## క్లుప్తంగా

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా రాంబాబు



గోవిందరావుపేట: మండల కేంద్రంలోని పస్రా గ్రామంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు ఇరుగు పైడి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించన సమావేశంలో మండల అధ్యక్షుడిగా తోకల రాంబాబును ఏకగ్రావంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్, ఎంఎస్‌సీ జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ నిర్వహించే ఉద్యమంలో నిరంతరం కష్టపడి, నిబద్ధతో పని చేస్తే తగిన గుర్తింపు వస్తుంది అని అన్నారు. నూతనంగా ఎన్నికైన రాంబాబను అభినందించారు.

### గుడుంబా స్వాధీనం



వాజేడు: మండల పరిధిలోని టేకులగూడెం గ్రామం వద్ద గురువారం సాయంత్రం గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు పేరూరు ఎస్సై రమేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. టేకులగూడెం గ్రామ శివారులో వాహనాలను తనిఖీ చేస్తుండగా ద్విచక్రవాహనంపై ఛత్తీస్‌గఢ్ నుంచి 30 లీటర్ల గుడుంబాను బలుసుపాటి లక్ష్మయ్య, పూనెం అచ్చిబాబు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి రూ.50000 పూచీ కత్తుపై తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై చెప్పారు.

### పరీక్ష సామగ్రి పంపిణీ



కాటారం: కాటారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. సంస్థ నిర్వాహకులు కొట్టె సతీశ్, మనోహర్, సురేశ్, విక్రమ్, ఆదిత్య, సుమన్, పవన్, అంజీ, అఖి, మహేందర్, కేజీబీవి ప్రత్యేకాధికారిణి చల్ల సునీత పాల్గొన్నారు.

### టిఫిన్ బాక్సుల అందజేత

కన్నాయిగూడెం: మండల పరిధిలోని గొత్తికోయగూడెం, బండారుపల్లి పాఠశాలల్లో శుక్రవారం జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు జేడీ ఫౌండేషన్ ఇన్‌చార్జ్ మురళి మోహన్ కుమార్ చేతుల మీదుగా టిఫిన్ బాక్సులు, చెప్పులను పంపిణీ చేశారు. పాఠశాలకు వైట్ బోర్డులు, మ్యాట్స్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హన్సి, శ్రీకాంత్, వేమూరి పవన్, పాఠశాల హెచ్‌ఎం అబ్బోజు రాజేంద్రచారి, సరస్వతి, నారాయణ, పంచాయతీ కార్యదర్శి వినోద్ బాయి, రమేష్, అభినయ్, మాధవి, పుష్పలత ఉన్నారు.

### వృద్ధులకు భోజన సౌకర్యం



మంగపేట: మండల కేంద్రంలోని కస్తూర్బాయి మహిళా మండలి అధ్యక్షురాలు కొమరగిరి సామ్రాజ్యం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎస్సై రవికుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు పాలు, పండ్లు భోజన వసతిని కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో పెద్దవారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

### ప్రమాదవశాత్తు గడ్డివామి దగ్ధం



మహాముత్తారం: ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గడ్డివామి దగ్ధమైన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన గొర్ల లక్ష్మయ్యకు చెందిన 5ఎకరాల్లోని గడ్డివాము ప్రమాదవాశాత్తు నిప్పంటుంది. నిప్పు అంటుకొని పొగలు వస్తుండటంతో గ్రామస్తులు చూసి లక్ష్మయ్యకు సమాచారం అందించారు. వెంటనే గ్రామంలోని బోరుబావి నుంచి గ్రామస్తులు నీటి నిరఫరా చేసి మంటలు ఆర్పివేశారు. గ్రామస్తులు సరైన సమయంలో స్పందించకుంటే పక్కకు ఉన్న గడ్డివాములు అంటుకునే ప్రమాదం ఉండేదని గ్రామస్తులు తెలిపారు.

భూపాలపల్లి రూరల్: జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి



మల్హర్: పోలీస్ స్టేషన్‌లో..



మొగుళ్లపల్లి: పోలీస్ స్టేషన్‌లో..



చిట్యాల: జెండా ఆవిష్కరిస్తున్న సీఐ వేణుచందర్



# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లా వ్యాప్తంగా 75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో వాడవాడలా, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాలు, వివిధ పార్టీ కార్యాలయాల్లో, యువజన, కుల సంఘాల ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థులు నృత్యాలు చేసి అలరించారు. విద్యార్థులు మహనీయుల వేషధారణలో ఆకట్టుకున్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



గణపురం: కేటీపీపీలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సీఈ సిద్దయ్య



భూపాలపల్లి రూరల్: జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు



భూపాలపల్లి రూరల్: జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



కాళేశ్వరం దేవస్థానం కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ శ్రీనివాసరావు



రేగొండ: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పున్నం లక్ష్మి



కాళేశ్వరం: జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ వసంత



టేకుమట్ల: పోలీస్ స్టేషన్‌లో..



పలిమెల: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్



కాటారం: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ శంకర్‌నాయక్



కాటారం: నృత్యం చేస్తున్న చిన్నారులు



మహదేవపూర్: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రాణిబాయి



మహాముత్తారం: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు



చిట్యాల: ఎంపీడీఓ కార్యాలయంలో..



మొగుళ్లపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో..



పలిమెల: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ హేమ



చిట్యాల: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సుమన్



మహదేవపూర్: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ లక్ష్మీరాజయ్య



కొత్తపల్లిగోరి తహసీల్దార్ కార్యాలయంలో..



మహాముత్తారం: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్



మల్హర్: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్



మొగుళ్లపల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..



టేకుమట్ల: అంబేద్కర్ యువజన సంఘం..



భూపాలపల్లి రూరల్: టీఎన్‌జీఓఎస్ కార్యాలయంలో..



తాడిచర్ల పీఏసీఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న రామారావు

## పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో శుక్రవారం వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వెంకటాపురం, వాజేడు, పేరూరు పోలీస్ స్టేషన్‌ల పరిధి నుంచి సూమారు 200 మంది పాల్గొని రక్తదానం చేశారు. సీఆర్‌పీఎఫ్ 39 బెటాలియన్ కమెండెంట్ ఆర్‌కే పండా ఆదేశాల మేరకు సీఆర్‌పీఎఫ్ డీఎస్పీ ప్రశాంత్‌తో పాటు బెటాలియన్ సిబ్బంది రక్తదాన శిబతిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ బండారి కుమార్ రక్తదాన శిబిరానికి సహకరించిన చేయూత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు చిడెం సాయి ప్రకాశ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రేక అశోక్, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీఐ బండారి కుమార్

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను వెంకటాపురం సీఐ బండారి కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు అశోక్, వెంకటేశ్వర్లు, ఫొటో గ్రాఫర్స్ వలస రమేష్, చంద్రకళ, సాంబ, రవి, రాజు, కిషోర్ ఉన్నారు.

## మంత్రి సీతక్క చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న రాఘవపట్నం గ్రామస్తులు

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని రాఘవపట్నం గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కంటెం సూర్యనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. రాఘవపట్నం దెయ్యాల వాగు వంతెన కోసం రూ.40 లక్షల నిధులు, సమ్మక్క–సారలమ్మ తల్లులకు 5 లక్షల నిధులు విడుదల చేసినందుకు అర్థం వ్యక్తం చేస్తూ క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రామ్మోహన్, దబ్బకట్ల రంగారావు, మంకిడి రవి, షరీఫ్, దబ్బకట్ల జనార్దన్, పాయం స్వరూప, కంతెం విజయలక్ష్మి, బొడిగ అనసూర్య, కంటెం సాంబలక్ష్మి, నేహ తదితరులు పాల్గొన్నారు.

## సన్మాన సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న అశోక్

ములుగు రూరల్: ఈ నెల 28న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లోతట్టు గ్రామాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దండు అశోక్ అన్నారు. శుక్రవారం రాయినిగూడెం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ గ్రామాల్లో ఆదివాసీ గిరిజన మహిళా మంత్రి సన్మాన కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా ప్రజలు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంజూల భిక్షపతి, సర్పంచ్‌లు పీడబోయిన స్వామి, సదానందం, నాయకులు ఎర్రబెల్లి దేవేందర్‌రావు, ప్రభాకర్, ఈక క్రిష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం



సన్మానిస్తున్న సభ్యులు

కాళేశ్వరం: పంచాయతీ పాలకవర్గం కాల పరిమితి ముగుస్తున్న నేపథ్యంలో మహదేవపూర్ మండలం చంద్రుపల్లి పాలకవర్గాన్ని యువ చైతన్య యూత్ సభ్యులు కొండగొర్ల సంతోష్, రాజ్‌సడువలి ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. సర్పంచ్ జాడి సురేందర్, ఉపసర్పంచ్ ఏలాద్రి ఇంద్రసేనలను శాలువాతో సన్మానించారు.

## అకౌంట్‌లో డబ్బులు మాయం..

**రూ.86 వేలు కొట్టేసిన హ్యాకర్లు**

కాటారం: కాటారం మండల కేంద్రంలోని ఆన్‌లైన్ కేంద్రం నిర్వాహకుడి అకౌంట్ నుంచి మూడు రోజుల క్రితం హ్యాకర్లు డబ్బులు కాజేసిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్ధం సాయికుమార్ కాటారం మండలకేంద్రంలో సీఎస్‌సీ ఆన్‌లైన్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. కొన్ని రోజులుగా పలు సీఎస్‌సీకి సంబంధించిన యాప్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆన్‌లైన్ వెబ్‌సైట్ లింక్‌లు సాయికుమార్ సెల్‌ఫోన్‌కు మెసేజ్‌లు, కాల్స్ వచ్చాయి. దీనిపై సాయికుమార్ సీఎస్‌సీ అధికారులను సంప్రదించగా యాప్స్‌కు స్పందించవద్దని తెలిపారు. ఇదే క్రమంలో సాయికుమార్ అదే తరహాలో వచ్చిన ఫేక్ కాల్స్‌కు సమాధానం ఇచ్చారు. ఈ నెల 24న సాయికుమార్‌కు చెందిన ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ అకౌంట్ నుంచి రూ 36 వేలు ఒకసారి, రూ.50 వేలు ఒకసారి ఆయనకు తెలియకుండానే ట్రాన్స్‌ఫర్ అయ్యాయి. అకౌంట్ నుంచి డబ్బులు కట్ అయినట్లు గుర్తించిన సాయికుమార్ ఆరాతీయగా అకౌంట్ నుంచి అమెజాన్ ప్రొడక్ట్ కొనుగోలుకు ట్రాన్స్‌ఫర్ అయినట్టు వివరాలు ఉన్నాయి. దీంతో కంగుతున్న సాయికుమార్ ఆన్‌లైన్ ద్వారా సైబర్‌క్రైంలో ఫిర్యాదు చేశారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



ములుగు రూరల్: నివాళులర్పిస్తున్న నాగజ్యోతి



రేగొండ: పరామర్శిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ములుగు రూరల్: మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన వనపాకల రవి మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి శుక్రవారం పరామర్శించారు. మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రవి మృతి బీఆర్‌ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఆమె వెంట ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

రేగొండ: మండలంలోని జూబ్లీనగర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కావటి యాదగిరి తల్లి కావటి బుచ్చమ్మ, చిన్నకోడెపాక ఎంపీటీసీ జూపాక రమేష్ తల్లి జూపాక రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మోడెం ఉమేష్ గౌడ్ పరామర్శించారు. వారి వెంట ఎంపీటీసీలు కేశిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఐలి శ్రీధర్ నాయకులు మైస భిక్షపతి, లెంకల రాఘవ రెడ్డి, మాడగాని శంకర్, తిరుపతి ఉన్నారు.

## ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: పట్టణంలోని కృష్ణ కాలనీకి చెందిన పద్మశాలి పరపతి సంఘం ప్రాథమిక సభ్యుడు సినియర్ జర్నలిస్టు సభ్యుడు రాచర్ల ప్రభాకర్ ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత సభ్యులకు సంఘం అధ్యక్షుడు భాగవతం భిక్షపతి ఆధ్వర్యంలో శుక్రవారం రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. సంఘం నాయకులు కుసుమ కృష్ణమోహన్, భీమనాథుని సత్యనారాయణ,, పాసికంటి శ్రీనివాసు, అంకం నరసయ్య, క్యాతం సతీష్, కుసుమ సుధాకర్, వంగర శ్రీనివాసు, కల్యాణం రమేష్, రాచర్ల చంద్రమౌళి, కందగట్ల రాజు, సామల శ్రీనివాస్, కుసుమ రాజయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.